హైదరాబాద్ వార్త

సమ్మర్ యాక్షన్ ప్లాన్...

-గ్రేటర్‌లో ఏటేటా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

-సరఫరాలో సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు

-డిసెంబర్ చివరి నాటికి పనులు పూర్తయ్యేలా చర్యలు

-టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండీ ముషారఫ్ ఫరూఖీ

సమావేశంలో మాట్లాడుతున్న సిఎండీ ముషారఫ్ ఫరూఖీ, డైరెక్టర్లు నరసింహులు, శివాజీ, సంపత్‌కుమార్ తదితరులు

హైదరాబాద్, అక్టోబరు 10,ప్రభాతవార్త: విద్యుత్ డిమాండ్ ఏఏడాదికి ఆఏడాది పెరుగుతున్నదని, దానికి తగ్గట్టు ట్రాన్స్‌కో డిస్కం అధికారులు సమన్వయము చేసుకుంటూ అదనపు చర్యలు చేపట్టాలని, రానున్న ఎండా కాలంలో డిమాండ్ ఏ స్థాయిలో పెరిగినా విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకుని పనులు పూర్తి చేయాలని టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండీ ముషారఫ్ ఫరూఖీ అధికారులను ఆదేశించారు. ఈమేరకు శుక్రవారం మింట్ కాంపౌండ్ లోని సంస్థ ప్రధాన కార్యాలయంలో సంస్థ డైరెక్టర్లు, చీఫ్ ఇంజినీర్లు, సుపరింటెండింగ్ ఇంజినీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ లో సైతం డిమాండ్ 5000 మెగా వాట్లకు చేరే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈడిమాండ్ ను తట్టుకోవడానికి గాను, దక్షిణ డిస్కం పరిధిలో 3866 అదనపు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ లు, 431 పవర్ ట్రాన్స్ ఫార్మర్ల స్థాయి పెంచడం, అదనంగా ఏర్పాటు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించినట్టు తెలిపారు. పెరుగుతన్న డిమాండ్ ను దృష్టిలో పెట్టుకుని జూబ్లీ హిల్స్, మాదాపూర్, మణి కొండ, గచ్చి బౌలి, మేడ్చల్, శివరాం పల్లి,పల్లి, పఠాన్ చేరు,ఆర్‌సి పురం, బొల్లారం, బోరపట్ల, నర్సాపూర్, పలమాకుల సబ్ స్టేషన్ల లో గల పవర్ ట్రాన్స్ ఫార్మర్ కెపాసిటీ పెంచాలని నిర్ణయించినట్లు తెలిపారు. ముఖ్యంగా స్థలాల కొరతను అధిగమించడం కోసం ప్రస్తుతం అందుబాటులో వున్న స్థలాలను సమర్ధవంతంగా వినియోగించుకునేందుకు సాంకేతికంగా చర్యలు తీసుకున్నామన్నారు. దానిలో భాగంగా సంస్థ పరిధిలో మొట్టమొదటి సారిగా 1000 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ లు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. నగరం లో 70 శాతానికి మించి లోడ్ ఎదుర్కొనే 500 కెవీ ఏ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్‌ల స్థానంలో 1000 కెపాసిటీ గల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదే విధంగా 33/ 11 కేవీ సబ్ స్టేషన్ల పరిధిలో గరిష్ట కెపాసిటీ కలిగిన 16 (పవర్ ట్రాన్స్ ఫార్మర్) లు ఏర్పాటు చేయాలన్నారు. డిమాండ్ పెరగనున్న ప్రాంతాల్లో తీసుకోవాల్సిన చర్యలపై క్షేత్ర స్థాయి అధికారులతో సమావేశమై, క్షుణ్ణంగా పరిశీలించి ఒక వారం రోజుల్లో ప్రణాళికలు రూపొందించాలని, దానికి తగ్గట్టు ఈ నెల చివరి వరకు రిపేర్ మెయింటనెన్స్ పనులకు సంబంధిచిన పనులు మొదలు పెట్టాలని ఈ పనులన్ని డిసెంబర్ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రాన్స్ కో డైరెక్టర్‌లు సంపత్ కుమార్,లతా వినోద్, టిజిఎస్‌పిడిసిఎల్ డైరెక్టర్లు డా. నరసింహులు, శివాజీ, చీఫ్ ఇంజినీర్లు చిరంజీవి,వాసుదేవ రావు, పాండ్య, నరసింహ స్వామి, బాల స్వామి, ఆనంద్, కామేష్, ప్రభాకర్ ఇతర ఇంజినీర్లు పాల్గొన్నారు.

ప్రలోభాల కట్టడికి అధికారులు కలసికట్టుగా పని చేయాలి

-జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్

హైదరాబాద్, అక్టోబరు 10,ప్రభాతవార్త: జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ప్రలోభాల కట్టడికి కలసికట్టుగా పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం జిల్లా ఇంటెలిజెన్స్,ఎక్స్పెండిచర్ మానిటరింగ్ కమిటీ సమావేశం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ..అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేస్తూ, నగదు, మద్యం, నిషేధిత పదార్థాలు, ఉచిత బహుమతులు వంటి అక్రమ ప్రలోభాలను కట్టడి చేయాలని సూచించారు. నియోజకవర్గ పరిధిలో ఎక్స్పెండిచర్ సెన్సిటివ్ ప్యాకెట్‌లు ఎక్కడ ఉన్నాయో గుర్తించాలన్నారు. టోకెన్, కూపన్ ద్వారా గిఫ్ట్‌లు, లిక్కర్ పంపిణీ కట్టడికి చర్యలు తీసుకోవాలన్నారు. తపాలా శాఖ ద్వారా కూడా గిఫ్ట్‌లు ఓటర్లకు పంపిణీఅవకాశం ఉన్నందున నిఘా పెట్టాలన్నారు.24 గంటల పర్యవేక్షణ కోసం ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ ,వీడియో సర్వైలెన్స్ బృందాలు యాక్టివ్‌గా ఉండాలని ఆదేశించారు.అలాగే అనుమానిత లావాదేవీలు విలువైన వస్తువుల కదలికపై నిఘా పెట్టాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి, వ్యయ నియంత్రణ మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్,డీసీపీ అపూర్వ రావు, ఇఈఎం నోడల్ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి,నోడల్ అధికారినరసింహ రెడ్డి, రాజ్ కుమార్), పంచాక్షరి, క్రిష్ణ చైతన్య , అశీష్ చక్రవర్తి , ప్రదీప్ సింగ్ , ఆర్. ఏడుకొండలు, పురుషోత్తం రెడ్డి , సంతోష్ కుమార్ మహంతి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్ తదితరులు

లంచం తీసుకుంటూ ఏసిబికి దొరికిన విదుత్తు ఏఇ సుధాకర్‌రెడ్డి

ఏసిబికి పట్టుబడిన సుధాకర్‌రెడ్డి

హైదరాబాద్,అక్టోబరు10, ప్రభాతవార్త సింగిల్‌ఫేజ్ నుంచి త్రీ ఫేజ్ మీటర్‌కు మార్చేందుకు ఓ విద్యుత్తు లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసిబిని ఆశ్రయించడంతో శుక్రవారం వలపన్ని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. లాలాగూడ సెక్షన్ ఏఇ భూమిరెడ్డి సుధాకర్‌రెడ్డి త్రీఫేజ్ మీటర్‌కు ఇచ్చేందుకు కాలయాపన చేస్తూ లంచం అడగడంతో సదరు వ్యక్తి ఏసిబిని ఆశ్రయించాడు. దీంతో ఏసిబి సిటిరేంజ్ అధికారులు నిఘాపెట్టి ఏఇ రూ.15వేలు లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికాడు.వెంటనే అధికారులు సుధాకర్‌రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

బాణసంచాల అక్రమ నిల్వపై ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ దాడి

-నిర్వహకుడు శ్యామ్‌కుమార్ అరెస్ట్, క్రాకర్లు స్వాధీనం

అక్రమంగా నిల్వచేసిన బాణసంచాలు

హైదరాబాద్,అక్టోబరు10, ప్రభాతవార్త దీపావళి పండుగ నేపథ్యంలో వ్యాపారం చేసేందుకు అక్రమంగా నిల్వ చేసిన గోదాంపై శుక్రవారం అఫ్జల్‌గంజ్ పోలీసులతో కలిసి ఈస్ట్‌జోన్ టాస్క్ ఫోర్స్ టీం దాడులు చేసింది. నిర్వహకుడిని అరెస్ట్ చేసి రూ.18లక్షల విలువ చేసే వివిధ రకాల క్రాకర్లను స్వాధీనం చేసుకున్నారు.టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ యు.చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం అబిడ్స్‌కు చెందిన బాణసంచాల వ్యాపారస్తుడు శ్యామ్‌కుమార్ అఫ్జల్‌గంజ్‌లోని ఉస్మాన్‌గంజ్ సిద్ధిఅంబర్ బజార్‌లో వివిధ బ్రాండ్ల పెద్ద సౌండ్‌లు వచ్చే బాంబులను గోదాంలో ఉంచారు. నివాస ప్రాంతంలో పోలీసుల అనుమతి, ఎలాంటి భద్రత చర్యలు తీసుకోకుండా ప్రమాదకరంగా ఏర్పాటు చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు స్థానిక పోలీసులతో కలిసి టాస్క్‌ఫోర్ గోదాంపై దాడి చేయడంతో అక్రమంగా నిల్వఉంచిన క్రాకర్లు లభ్యమయ్యాయి. వెంటనే నిర్వహకుడు శ్యామ్‌కుమార్‌ను అరెస్ట్ చేయడంతో పాటు వంద కాటన్‌ల వివిధ రకాల బాణసంచాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఎస్సైలు ఎం.అనంతాచారి, ఎస్.కరుణాకర్‌రెడ్డి, పి.నాగరాజు తదితర సిబ్బంది ఉన్నారు.

హైదరాబాద్‌లో మరో రూ.కోటి విలువైన డ్రగ్స్ పట్టివేత

పోలీసులు స్వాధీనం చేసుకున్న డ్రగ్స్

హైదరాబాద్,అక్టోబరు10,ప్రభాతవార్త హైదరాబాద్ వరుసగా రెండో రోజు రూ.కోట్ల విలువైన డ్రగ్స్ మరొకటి పోలీసులకు పట్టుబడింది. మల్కాజ్‌గిరి ఎస్‌ఓటీ, కీసర పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో 7కిలోల ఓపీఎం, 2కిలోల పాపిస్ట్రా డ్రగ్‌ను గుర్తించారు. కోటి రూపాయాల విలువ ఉంటుందని భావించారు.ఈ ఘటనలో లోకేవ్ భరేత్ (26)ను అరెస్టు చేయగా, మరో నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. డ్రగ్స్ ముఠా డబ్బు బదిలీ నెట్‌వర్క్ బట్టబయలు రాష్ట్రంలో డ్రగ్స్‌ను కట్టడి చేసేందుకు ముమ్మర చర్యలు చేపట్టింది. నైజీరియా డ్రగ్స్ ముఠా డబ్బు బదిలీ నెట్‌వర్క్‌ను ఛేదించింది. డ్రగ్స్ దందాకు సంబంధించిన రూ. 3 కోట్ల హవాలా డబ్బును ముంబైలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ ముఠాల డబ్బు బదిలీ చేస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు.ఈ వ్యవహారంలోఇప్పటి వరకు 25 మందిని అరెస్టు చేశారు. నకిలీ పాస్‌పోర్టులతో విదేశీయులు భారత్‌లోకి వస్తున్నట్లు ఈగిల్ టీమ్ గుర్తించింది.

ఉప ఎన్నికల్లో ఓటరు నమోదుకు నేడే చివరి తేదీ

-జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వి కర్ణన్

హైదరాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటు హక్కు పొందేందుకు ఈ నెల 11 వ తేదీ వరకే అవకాశం ఉందని జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ తెలిపారు. శనివారం సాయంత్రం వరకు అందిన దరఖాస్తులనే అధికారులు పరిశీలించి అర్హులను ఓటరు జాబితాలో చేర్చి ఉప ఎన్నికల ఓటు హక్కు అవకాశం కల్పిస్తారని చెప్పారు.జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గపరిధిలో అర్హులై ఉండి ఓటరుగా నమోదు కాని వారు శనివారం సాయంత్రంలోగా ఓటరుగా నమోదు కావాలని విజ్ఞప్తి చేశారు.

భారతీయ సంస్కృతి సంప్రదాయాలను రక్షించాలి

న్యూయార్క్‌లో ముగిసిన బతుకమ్మ ఉత్సవాలు

బేగంబజార్,అక్టోబర్ 10ప్రభాతవార్త: భారతీయ సంస్కృతి,సంప్రదాయాలను చాటుతూ,మన పండుగలను ఖండతారాల్లో నిర్వహించుకోవడం ఎంతో గర్వకారణమని ది తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్(టి.టి.ఏ)వ్యవస్థాపకులు పైళ్ల మల్లారెడ్డి,ఎసి చైర్ డాక్టర్ విజయపాల్‌రెడ్డి,టి.టిఏఅధ్యక్షులు నవీన్‌రెడ్డి మల్లిపెద్దిలు అన్నారు.టి.టి.ఏ ఆధ్వర్యంలో అమెరికా వ్యాప్తంగా 15రాష్ట్రాలలోఘనంగా మెగా బతుకమ్మ వేడుకలు శుక్రవారంతో ముగిసినట్లు తెలిపారు.ఈ వేడుకలు న్యూయార్క్, ఇండియానాపోలీస్, చార్లెట్, న్యూజెర్సీ ,అట్లాంటా,సియాటిల్,డల్లాస్,అరిజోనా,టంప,బోస్టన్,పిలిప్‌దేల్ఫియా,ఆలబామా,మియామీ,పోర్ట్‌ల్యాండ్ రాష్ట్రాలలో బతుకమ్మ వేడుకలను ఎంతో నిర్వహించినట్లు తెలిపారు.ఈ రాష్ట్రాలలో ఉండే తెలుగు ప్రజలు ఎంతో ఉత్సాహంగా బతుకమ్మను అడిపాటి తెలుగు పండుగుల విశిష్టతను నెలకొల్పినట్లు వారు వివరించారు.దీంతో తెలంగాణ సంస్కృతినికాపాడే సంకలాన్ని ప్రతిబింబించిందన్నారు.అలాగే కొత్తగా ఏర్పాటు చేసిన అలాభామ చాప్టర్ ఈసారిఉత్సవాలలో పాల్గొనడం ఎంతో విశేషంగా నిలిచిందన్నారు.తెలంగాణ సంప్రదాయాలను ముందుకుతీసుకువెళ్తున్న మహిళా నాయకత్వ బృందమైన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నేషనల్ బతుకమ్మ,సలహాదారులు కవితారెడ్డి,జనరల్‌సెక్రటరీలు శివారెడ్డిలు చేసిన కృషికి టి.టి.ఏ అభినందించారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్

-రూ.16.5లక్షల విలువైన గంజాయి స్వాధీనం

అరెస్టు చేసిన నిందితులతో అధికారులు బి.ప్రవీణ్‌కుమార్, జావేద్, బిక్షపతి, రంగారావు తదితరులు

నాంపల్లి, అక్టోబరు 10 ప్రభాతవార్త : గంజాయి అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు అంతరాష్ట్ర నిందితులను ఈగిల్‌టీం అరెస్ట్ చేసింది. వారి వద్ద నుంచి రూ.16.5లక్షల విలువైన 33 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సికింద్రాబాద్ రైల్వే ఎస్పి చందనదీప్తి, పలువురు ఉన్నతాధికారులు వివరాలను వెల్లడించారు. ఒడిస్సా రాష్ట్రానికి చెందిన రాజేశ్ బిషోయ్ (26), సరాజ్‌కుమార్ (29)లు ఒడిస్సా రాష్ట్రంలోని చత్రపూర్ నుండి ముంబైకి తరలిస్తున్నారు. ఈ క్రమంలోనే బేగంపేట రైల్వేస్టేషన్‌లో సాయంత్రం సాధారణ తనీఖీలు చేపట్టడంతో ఇద్దరు గంజాయి సరఫరా చేస్తున్న సదరు నిందితులు పోలీసులకు పట్టుబడ్డారు. గతంలో చత్రపూర్ నుండి ముంబైకి గంజాయిని రవాణా చేశాడని పోలీసులు పేర్కొన్నారు. కేసు నమోదు దర్యాప్తు చేపట్టారు. సికిందరాబాద్ అర్బన్ డిఎస్పీ ఎస్.ఎన్.జావేద్, ఈగిల్ టీమ్ డిఎస్పి పి.బిక్షపతిరావు, బి.ప్రవీణ్‌కుమార్,ఆర్పీఎఫ్ హైదరాబాద్ ఎస్సై వి.రంగారావు, కె.రమేష్ నాయుడు తదితరులు ఉన్నారు.

గుంతలను పూడుస్తూ...ప్రయాణ చింతలు తీరుస్తూ

-వర్షాలు తగ్గడంతో జిహెచ్ఎంసి రోడ్డు సేఫ్టీ డ్రైవ్

-ఇప్పటివరకు 14 వేలకు పైగా గుంతలు పూడ్చివేత

మరమత్తులను పరిశీలిస్తున్న జిహెచ్ఎంసి మెయింటనెన్స్ ఛీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్

హైదరాబాద్,అక్టోబర్ 10, ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగాట్రాఫిక్ జామ్‌లు లేకుండా, పౌరుల ప్రయాణం సజావుగా జరిగేలా చూసేందుకు ఉద్దేశించిన రోడ్డు సేఫ్టీ డ్రైవ్ ముమ్మరంగా సాగుతుంది.వర్షాలు తగ్గుముఖం పట్టడంతో జీహెచ్ఎంసీ రోడ్డు సేఫ్టీ డ్రైవ్ మరింత వేగరం చేసింది..రోడ్డు భద్రత చర్యలలో భాగంగా గుంతల పూడ్చివేత పనులు, క్యాచ్ పిట్ రిపేర్‌లు, రోడ్ల మరమ్మత్తు పనులు, ప్యాచ్ వర్క్ పనులు, కవర్ రీప్లేస్‌మెంట్‌లు, సెంట్రల్ మీడియన్ మరమ్మతులు నిరంతరంగా కొనసాగుతున్నాయి. కమిషనర్ ఆర్‌వి కర్ణన్ ఆదేశాల మేరకు మేరకు జీహెచ్ఎంసీ మెయింటెన్స్ చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్ క్షేత్ర స్థాయిలో డ్రైవ్‌ను పర్యవేక్షిస్తున్నారు. ఈసందర్భంగా గురువారం పలు ప్రాంతాల్లో పర్యటించి సిబ్బందికి సూచనలు చేశారు. అక్టోబర్ 10వ తేదీ నాటికీ నగరంలో మొత్తం 16,541 గుంతలు గుర్తించడం జరిగిందని తెలిపారు. వాటిలో 14,112 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగిందని, 771 క్యాచ్ పిట్స్ రిపేర్‌లు, 367 కవర్ రీప్లేస్‌మెంట్‌లు, 18 సెంట్రల్ మీడియన్ మరమ్మతులు పూర్తి అయ్యాయని తెలిపారు. జోన్లవారీగా పరిశీలిస్తే ఎల్.బి.నగర్ జోన్‌లో 2,743 గుంతను, చార్మినార్ జోన్‌లో 2,235,ఖైరతాబాద్ జోన్‌లో 1,987, శేరిలింగంపల్లి జోన్‌లో 1,576 ,కూకట్‌పల్లి జోన్‌లో 2,308, సికింద్రాబాద్ జోన్‌లో 3263 మొత్తం 14,112 గుంతలను పూడ్చడం జరిగింది.

ఇంజనీరింగ్ కళాశాలలో భారీ నగదు చోరీ

-రూ. 1.07కోట్లు అపహరించుకుపోయిన దుండగులు

-ఆధారాలు లభించకుండా సిసి కెమేరా రికార్డులు సైతం చోరీ

బ్రిలియంట్ కళాశాలలో సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న డీసీపీ అనురాధా తదితరులు

అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 10, ప్రభాతవార్త : నగర శివారులోని ఓ ఇంజనీరింగ్ కళాశాలలో భారీ చోరి జరిగింది. విద్యార్థుల నుంచి ఫీజుల రూపంలో వసూలు చేసిన నగదును సిబ్బంది కళాశాల కార్యాలయంలోనే పెట్టగా బీరువా తలుపులు పగులగొట్టిన దుండగులు అందులోని రూ.1.07కోట్ల నగదను అపహరించుకుపోయా రు. ఎక్కడా కూడా చోరీకి సంబంధించిన ఆనవాళ్లు కనిపించకుండా జాగ్రత్త పడిన కేటుగాళ్లు కళాశాల ఆవరణలోని సీసీ కెమెరాల్లోని రికార్డులను సైతం ఎత్తుకుపోయిన సంఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... అబ్దుల్లా పూర్‌మెట్ మండల కేంద్రంలోని బ్రిలియంట్ ఇంజనీరింగ్ విద్యాసంస్థల ఆవరణలోని మూడు కళాశాలలకు చెందిన విద్యార్థుల నుంచి ఫీజుల రూపంలో కళాశాల సిబ్బంది గత మూడు నాలు గు రోజులుగా డబ్బులు వసూలు చేశారు. అయితే వసూలు చేసిన మొత్తాన్ని కళాశాల ఆవరణలోని కార్యాలయంలో ఉన్న అల్మారాలోగురువారం పెట్టిన సిబ్బంది అల్మారాకు, కళాశాలకు తాళాలు వేసి సాయంత్రం 6గంటల సమయంలో ఇళ్లకు వెళ్లారు. తిరిగి శుక్రవారం ఉదయం 8.45 గంటల సమయంలో కళాశాలకు వచ్చిన సిబ్బంది కార్యాలయంలోకి రాగానే డబ్బులు దాచిన అల్మా రా తలుపులు తెరిచి ఉండడంతో పాటు దాంట్లో పెట్టిన నగదు కనిపించలేదు. దీంతో ఆందోళన చెందిన కళాశాల ఏఓ కేశినేని కుమార్ అబ్దుల్లా పూర్‌మెట్ పోలీసులకు సమాచారం అందించగా, సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కళాశా ల ఆవరణలోని పరిసరాలను చోరి జరిగిన ప్రాం తాన్ని క్షుణంగా పరిశీలించి, క్లూస్ టీంచేత ఆ ధారాలను సేకరించారు. కాగా నగదును ఎత్తుకెళ్లి న దుండుగులు కళాశాల ఆవరణలోని సీసీ కెమె రాల రికార్డును కూడా ఎత్తుకెళ్లారు. ఎల్‌బీ నగర్ డీసీపీ అనురాధా, వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి, అబ్దుల్లాపూర్‌మెట్ సీఐ అశోక్‌రెడ్డిలు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించి కొంతమంది సిబ్బందిని విచారించారు. . కాగా చోరికి పాల్పడి న దొంగలను పట్టుకుంటామని, అందుకోసం బృందాలను ఏర్పాటు చేస్తామని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు డబ్బులు దాచినెట్టిన విషయం గురించి తెలిసిన వారే ఎవరైనా దోపిడీకి పాల్పడ్డారా అనే కోణం దర్యాప్తు చేస్తున్నామన్నారు. అధికార కాం గ్రెస్ పార్టీకి చెందిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి చెందిన ఇంజనీరింగ్ కళాశాలలో పెద్దమొత్తంలో నగదు చోరీకి గురికావడం చర్చనీ యాంశంగా మారింది.

కాంగ్రెస్ గెలుపునకు కలసికట్టుగా పనిచేయాలి

-మత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి

బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ నివాసంలో సమావేశమైన మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, ఏఐసీసీ ఇంచార్జ్ సెక్రటరీ విశ్వనాథ్

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 10, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశించి పార్టీలో చురుకుగా పాల్గొంటున్న ఆశావాహులు, కార్పొరేటర్లు కాంగ్రెస్ టికెట్‌ను నవీన్‌యాదవ్‌కు ఇవ్వడంతో కలసికట్టుగా పనిచేసుకోవాలంటూ మంత్రులు రంగంలోకి దిగారు. ఇందుకుగాను శుక్రవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఇంచార్జ్ మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, ఏఐసీసీ ఎన్నికల ఇంచార్జ్ విశ్వనాథ్, మైనారిటీ చైర్మన్ ఫయామ్ కురేషి, ఆర్టీసీ కార్పొరేషన్ చైర్మన్ రామిరెడ్డిలు బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ నివాసానికి, రహమత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి నివాసానికి వెళ్లి వారితో మాట్లాడి బుజ్జగించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్‌ను అభ్యర్థిగా ప్రకటించడం జరిగిందని ఇక్కడ స్థానికంగా ఉన్న కార్పొరేటర్లు సీఎన్‌రెడ్డి, బాబా ఫసియుద్దీన్ అనే వ్యక్తులు, స్థానిక ప్రజలు, కార్యకర్తలు టికెట్ ఇవ్వాలని ఆశించారన్నారు. టికెట్ రాకపోవడంతో కార్యకర్తలు చాలా ఆవేదన చెందారన్నారు. చాలా రోజుల నుంచి సీఎన్‌రెడ్డితో కలిసి పనిచేస్తున్నారని అయితే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని నవీన్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. బోరబండ, రహమత్‌నగర్ డివిజన్ల నుంచి అత్యధిక మెజారిటీ వచ్చేలా చూడాలన్నారు.

బ్యాడ్మింటన్‌లో సత్తాచాటిన శాన్వి ,అన్య

నాంపల్లి, అక్టోబరు 10 ప్రభాతవార్త : కర్ణాటక బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బెంగుళూరులో నిర్వహించిన అండర్ 13 ఆలిండియా సబ్‌జూనియర్ ర్యాకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంటులో నగరానికి చెందిన చిన్నారి క్రీడాకారిణి శాన్వి లట్టాల అద్భుత ప్రదర్శనను కనబరిచింది. తన సహచర క్రీడాకారిణి అన్య పుండిర్‌తో జతకట్టి అండర్ 13 బాలికల డబుల్స్ విభాగంలో ఆటలో అమోఘ ప్రతిభతో మెయిన్‌డ్రాకు అర్హత సాధించింది. ఈ సందర్భంగా ఇండోర్ స్టేడియంలో చిన్నారి పలువురు ప్రముఖులు ఎంతగానో అభినందించారు. మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ ఛైర్మన్ ముప్పాల వేణు 10 సంవత్సరాల చిన్న వయస్సులోనే శాన్వి అండర్ 13లో రాణించడంలో అభినందనీయం ఆనందదాయకమని ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని గొప్పవి జయాలు సాధించాలని శుభాశీస్సులు అందజేశారు

ప్రైవేటు విద్యాసంస్థల నూతన కార్యవర్గం ఎన్నిక

అత్తాపూర్ అక్టోబరు10,ప్రభాతవార్త : మండల ప్రైవేట్ పాఠశాలల విద్యా సంస్థల సంఘం (ట్రాస్మా) జరిగిన ఎన్నికల్లో మండల అధ్యక్షుడి గా అవునూరి బాబూరావు, ప్రధాన కార్యదర్శిగా రాఘవేందర్ రెడ్డి, కోశాధికారి రాజు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు నియామక పత్రాలను అందజేశారు.నూతన కార్యవర్గాన్ని ట్రస్మా ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బాబురావు మాట్లాడుతూ...ప్రైవేటు పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తామని, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. పూర్తి కమిటీని త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ వినయ్, జిల్లా తాత్కాలిక అధ్యక్షులు గుల్షని, జిల్లా కోశాధికారి మల్లెల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్య నిర్వాహక సభ్యులు మూర్తి, అనంత లక్ష్మి , శిరీష, నాగరాజు పాల్గొని వారి విజయం పట్ల సంతోషం వ్యక్త చేసారు.

పిజెఆర్‌పై కాంగ్రెస్ అభ్యర్థి వివాదస్పద వ్యాఖ్యలు - పిజెఆర్ అభిమానుల ఆగ్రహం

జూబ్లీహిల్స్, అక్టోబరు 10, ప్రభాతవార్తః దివంగత ఎమ్మెల్యే, మాజీ మంత్రి, సీఎల్పీ నాయకుడు పీజేఆర్‌పై జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. నవీన్‌యాదవ్ చేసిన వ్యాక్యలపై నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో పీజేఆర్ అభిమానులు సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే.. కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్‌ను అభ్యర్థిగా ప్రకటించిన నేపథ్యంలో యూసుఫ్‌గూడలోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గత 47 ఏళ్లలో స్థానిక అభ్యర్థికి టిక్కెట్ ఇవ్వలేదన్నారు. ఈ ప్రాంతంలో పోటీచేసిన పీజేఆర్ ప్రజల్లో గొప్ప నేతగా ఎదిగారని అన్నారు. అయితే పీజేఆర్ సైతం స్థానికేతరుడని అన్నారు. ఈ నేపథ్యంలోనే నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పీజేఆర్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నవీన్‌యాదవ్ వ్యాక్యాలను ఖండించారు. పీజేఆర్, ఆయన వారసుడు ఉమ్మడి ఖైరతాబాద్ నియోజకవర్గంలో పనిచేసిన నేతలని, పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేశారంటూ అన్నారు. ఇలాంటి వ్యాక్యలు తగవని అన్నారు.

ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించి తీరాల్సిందే

సమావేశంలో మాట్లాడుతున్న ఎర్ర సత్యనారాయణ

సైఫాబాద్, అక్టోబరు 10 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్‌లు కోర్టుల ద్వారాగాని, పార్లమెంట్‌లో 9వ షెడ్యూల్డ్‌లో చేర్చిగాని కలి ్పంచాలని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. తక్షణమే సుప్రీంకోర్టులో అప్పిల్ చేయాలని, అప్పటి వరకు స్థానిక సంస్థల ఎన్నికలకు పోరాదని కోరారు. శుక్రవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసిల 42 శాతం రిజర్వేషన్‌లపై 24 గంటలోగా సిఎం రేవంత్‌రెడ్డి పూర్తి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో కా ంగ్రెస్ పార్టికి తగిన బుద్ధి చెపుతామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం బిసిల రిజర్వేషన్‌లను నామ మాత్రంగానే చేసి చేతులు దులుపుకుంటున్నదని, అలాగే అన్ని రాజకీయ పార్టీల సైతం బిసిల రిజర్వేషన్‌లను ఓటు బ్యాంక్ రాజకీయాలుగా ఉపయోగించుకుంటున్నాయని ఆరోపించారు. గురువారం బిసి రిజర్వేషన్‌లపై హైకోర్టు స్టే ఇవ్వడం న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఉందని ఆరోపించారు. ఈ సమావేశం లో బిసి నాయులు మీనగా గోపి, నాగుల శ్రీనివాస్‌యాదవ్, మట్టా జయంతిగౌడ్, శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, బాలకృష్ణ, రామ్మోహనరావు పాల్గొన్నారు.

యోగా చేయడం ద్వారా చదువుపై ఏకాగ్రత

కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ విద్యావేత్త, రచయిత్రి లలిత ఆనంద్ డాక్టర్ లలితా ఆనంద్

చిక్కడపల్లి, అక్టోబరు 10 ప్రభాతవార్త: విద్యార్థులు ప్రతి రోజు యోగా చేయడం ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు చదువుపై ఏకాగ్రత లభించే అవకాశం ఉంటుందని ప్రముఖ విద్యావేత్త, రచయిత్రి లలిత ఆనంద్ అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాలలో విద్యార్థులకు గెట్ ఆవ్‌సమ్" వర్క్‌షాప్ – లలిత ఆనంద్ టీనేజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమగ్ర అభివృద్ధి సదస్సు సెల్ఫ్ డెవలప్‌మెంట్ అంశం పై వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా డా లలితా ఆనంద్ హాజరై ప్రసంగించారు. డా. బి.ఆర్. అంబేద్కర్ హై స్కూల్ 8వ తరగతి విద్యార్థుల కోసం సమగ్ర వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించిన ఒక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల మానసిక, శారీరక మరియు భావోద్వేగ అభివృద్ధిపై కేంద్రీకృతమై ఉందన్నారు. విద్యార్థులకు యోగ విన్యాసాలతో వారి మైండ్ ని రిఫ్రెష్ చేస్తూ ప్రతి రోజు యోగా చేస్తే వారికి ఆరోగ్యం చాలా భాగుంటుందన్నారు. యోగా విన్యాసాలను విద్యార్థులను చేయించి వారిలో ఉత్సాహాన్ని నింపారు. విద్యార్థులు అందరూ చాల సంతోషంగా నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ విశలాచారి , మేరీ, స్టూడెంట్ కౌన్సిలర్ మితిక , స్కూల్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లలిత ఆనంద్ వ్యక్తిత్వ వికాసంపై రచించిన పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు

రామాయణ మహా కావ్యాన్ని మానవాళికి అందించిన వాల్మీకి

-తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య గౌరీశంకర్

ప్రసంగిస్తున్న తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీశంకర్

చిక్కడపల్లి, అక్టోబరు 10 ప్రభాతవార్త: రామాయణ మహా కావ్యాన్ని మానవ సమాజానికి అందించిన వాల్మీకి సదా స్మరణీయిలనీ తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య గౌరీ శంకర్ అన్నారు. శుక్రవారం రాత్రి చిక్కడపల్లి త్యాగరాయ గానసభ లోని కళా సంగీత నాట్య వేదిక పై వాల్మీకి జయంతి గాన సభ నిర్వహణలో అధ్యక్షుడు కళావి ఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య గౌరీ శంకర్ పాల్గొని మాట్లాడుతూ తొలి అది కావ్యం రామాయణం అని చెప్పారు వాల్మీకి బోయ వానిగా పక్షులను వేటాడి జీవించే స్థితి నుండి జాతికి మార్గదర్శనం చేసే మహా ఇతిహాస సృష్టి కార్త గా తరాలు గడిచినా యుగాలు మారినా నిలిచి వున్నారు అని వివరించారు. హిందువుగా జన్మించిన ప్రతి ఒక్కరూ అనుసరించ వలసిన ఆదర్శ కావ్యం రామాయణం అని, అలాంటి రామాయణాన్ని రచించినది వాల్మీకి మహర్షి అని తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీశంకర్ అన్నారు. ఎందరో మహనీయులు జన్మించిన పుణ్యభూమి భరతభూమి అని, ఈ తరం వారు వాల్మీకి లాంటి మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తిని పొంది, వారి మార్గంలో పయనించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించగలుగుతారన్నారు.వాల్మీకి జీవితం లోకానికే ఆదర్శం అని అన్నారు. బొయ హక్కుల సమితి అధ్యక్షుడు గోపి వాల్మీకి, వాల్మీకి సంస్థ అధ్యక్షులు బొగ్గు వెంకటేష్ రచయిత సురేష్ పాల్గొన్నారు

బిసి రిజర్వేషన్‌లను కులాల వారీ ఎబిసిడిలుగా వర్గీకరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఎం.భాగయ్య. చిత్రంలో గడప శ్రీహరి, డి.వి.నరేందర్‌రావునాయీ తదితరులు

సైఫాబాద్, అక్టోబరు 10 ప్రభాతవార్త: స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 42 శాతం రిజర్వేషన్‌లలో బిసి కులాల దామాషా ప్రకారం ఎబిసిడిలుగా వర్గీకరణ చేసి రిజర్వేషన్‌లు కల్పించాలని తెలంగాణ బిసి (ఎ) హక్కుల పరిరక్షణ సమితి డిమాండ్ చేసింది. బిసిల్లోని కేవలం 5, 6 కులాలు మాత్రమే విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్‌లు ఉపయోగించుకుంటున్నాయని, అత్యంత వెనుకబడిన కులాలకు మాత్రం రిజర్వేషన్ ఫలాలు దక్కడం లేదని పరిరక్షణ సమితి ఆవేదన వ్యక్తం చేసింది. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏరా ్పటు చేసిన విలేకరుల సమావేశంలో పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు ప్రొఫెసర్ ఎం.భాగయ్య, హైకోర్టు న్యాయవాది సుదర్శన్, రాష్ట్ర నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు డి.వి.నరేంద్ర రావునాయీ తదితరులు మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 ప్రకారం ఎన్నికల నోటిఫికేషన్‌లో కోర్టులు జోక్యం చేసుకోరాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్‌లను బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు తమ రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసమే అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. రిజర్వేషన్‌లపై హైకోర్టు స్టే ఇవ్వడం వల్ల రాష్ట్రంలోని రెండు కోట్ల మంది బిసిల హృదయాలు గాయమైనాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పరిరక్షణ సమితి అధికార ప్రతినిధి కంటె రామచందర్, గౌరవ అధ్యక్షుడు గడప శ్రీహరి, కోశాధికారి అంబటి సుధాకర్, సలహాదారు రామానందస్వామి, నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నేత డి.వి.మహేందర్‌రావునాయీ తదితరులు పాల్గొన్నారు.

లంబాడీ-ఆదివాసీల వివాదాన్ని ప్రభుత్వం పరిష్కరించాలి : మోతిలాల్ నాయక్

ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న మోతిలాల్‌నాయక్ తదితరులు

హైదరాబాద్, అక్టోబరు 10,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ గిరిజన వివాదంలో జోక్యం చేసుకోవాలని సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కొర్ర మోతిలాల్ నాయక్ డిమాండ్ చేశారు.ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని నెలల నుండి రాజకీయ లబ్ది కోసం కొంతమంది నాయకులు తెగల మధ్య చిచ్చు పెడుతు లంబాడీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ మా పరువు తీస్తున్నారన్నారు. ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని వివిధ రకాల కుట్రలు చేస్తున్నారని మరికొందరు లంబాడి సంస్కృతి సంప్రదాయాలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ లంబాడి జాతిని దూషిస్తున్నారన్నారు. తెగల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న వారిపట్ల రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తుంది కాంగ్రెస్ పార్టీలో ప్రధాన పాత్ర పోషిస్తున్న మంత్రి సీతక్క తెరవెనుక నుండి ఆదివాసులను ఉసిగల్పి ఉద్యమం నడిపిస్తుందన్నారు.ఈ విషయం కాంగ్రెస్ పార్టీ అధినాయకులు గమనించాలని సీతక్క ఆదివాసుల నాయకత్వం వహించాలని అనుకుంటే మంత్రి పదవికి కాంగ్రెస్‌కు రాజీనామా చేసి ఆదివాసుల కొరకు ఉద్యమించాలన్నారు.ఆదివాసి లంబాడీల మధ్య జరుగుతున్న వివాదం తారస్థాయిలో ఉంది ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలి లేదంటే కాంగ్రెస్ పార్టీలో ఉన్న సీతక్క,సోయం బాబురావు, తేల్లం వెంకటేశ్వరరావులను పార్టీ నుండి సస్పెండ్ చేయాలన్నారు.ఈకార్యక్రమంలో పలువురు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

బంజారాలను కించపరుస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

డిజిపికి వినతిపత్రం ఇస్తున్న రాజ్‌కుమార్‌జాదవ్, శంకర్‌నాయక్, ప్రవీణ్‌నాయక్ తదితరులు

హైదరాబాద్, అక్టోబరు 10,ప్రభాతవార్త: సుప్రీం కోర్టు పరిధిలో ఉన్న లంబాడీల రిజర్వేషన్ అంశాన్ని తప్పుదోవ పట్టిస్తూ ఉద్దేశపూర్వకంగా తెలంగాణ లంబాడీల (బంజార)లపై అనుచిత వాక్యలు చేస్తూ, భాష, వేషధారణ, పండుగలు, సంస్కృతి సాంప్రదాయల కించపరిచేల మాట్లాడున్న తుడందెబ్బ నాయకులు మైపతి అరుణ్ కుమార్‌లను వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని లంబాడీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డా. రాజ్ కుమార్ జాదవ్ డిజిపి శివధర్‌రెడ్డిని కోరారు. శుక్రవారం డిజిపిని మర్యాదపూర్వకంగా కలిసి ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా రాజ్‌కుమార్ జాదవ్ మాట్లాడుతూ మీడియా సమావేశాల్లో బంజారా బిడ్డల మనోభావాలను, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేల వ్యవహరిస్తున్న అరుణ్ కుమార్ వ్యవహార ధోరణి వల్ల ఏజెన్సీలోని కోయ, గోండు, లంబాడీల తెగల మధ్య వివాదం అగ్గి రాజుకునే అవకాశం ఉందన్నారు. కావున అలాంటి అల్లర్లను ప్రేరేపించేల, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్న వారిని చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడీల ఐక్య వేదిక నాయకులు ఇస్లావత్ భిగన్న నాయక్, జాదవ్ రమేష్ నాయక్, రాష్ట్ర కన్వీనర్ మూడావత్ శంకర్ నాయక్, కృష్ణ కుమార్ రావత్,బాలు గూగులోతు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గూగులోత్ ప్రవీణ్ నాయక్, రాష్ట్ర యువజన విభాగ జాయింట్ సెక్రటరీ సుమన్ నాయక్ ,రాష్ట్ర విద్యార్థి విభాగ కార్యదర్శి కొర్ర రాజేష్ చౌహాన్, సూర్యా రాథోడ్, ఝాంజ్య నాయక్ కేతావత్ లు పాల్గొన్నారు

విజేతగా నిలిచిన దక్షిణ మధ్య రైల్వే మహిళల కబడ్డీ జట్టు

క్రీడాకారులతో మాట్లాడుతున్న జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ

తార్నాక, అక్టోబర్ 10 ప్రభాతవార్త : దక్షిణ మధ్య రైల్వే జట్టు 2519 తేడాతో సౌత్ ఈస్టర్న్ రైల్వేను ఓడించింది. శుక్రవారం సికింద్రాబాద్ లోని రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్లో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో దక్షిణ మధ్య రైల్వే మహిళల జట్టు సౌత్ ఈస్టర్న్ రైల్వే ను ఓడించి 47వ ఆల్ ఇండియా రైల్వే మహిళా కబడ్డీ టోర్నమెంట్ ఛాంపియన్ షిప్ గెలుచుకుంది. ఈ పోటీలో చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ 3వ స్థానంలో నిలిచింది.ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ముఖ్య అతిథిగా హాజరై దక్షిణ మధ్య రైల్వే మహిళా జట్టుకు చాంపియన్ షిప్ ట్రోఫీని అందజేశారు. జట్లకు పతకాలు, సర్టిఫికెట్లను అందజేశారు. జనరల్ మేనేజర్ విజేతలను అభినందించారు. అన్ని జట్ల క్రీడా స్ఫూర్తి మరియు నిజాయితీని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, దక్షిణ మధ్య రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అండ్ ఫైనాన్షియల్ అడ్వైజర్ మరియు చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ ,స్టోర్స్ అండ్ వర్క్ షాప్ పి. కోటేశ్వరరావు, హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ సంతోష్ కుమార్ వర్మ, వివిధ విభాగాల ప్రధాన అధిపతులు, ఇతర సీనియర్ రైల్వే అధికారులు, క్రీడా సిబ్బంది మరియు సిబ్బంది కూడా పాల్గొన్నారు. ఉత్కంఠభరితమైన ఫైనల్ మ్యాచ్ ను వీక్షించారు. ఈ సంవత్సరం మొత్తం తొమ్మిది జట్లు సౌత్ ఈస్టర్న్ రైల్వే, ఈస్టర్న్ రైల్వే, వెస్ట్రన్ రైల్వే, సెంట్రల్ రైల్వే, ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ, నార్త్ ఈస్టర్న్ రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే మరియు ఆతిథ్య దక్షిణ మధ్య రైల్వేలీగ్‌కమ్‌నాకౌట్ ప్రాతిపదికన అక్టోబర్ 07 నుండి 10 వరకు నిర్వహించిన ఛాంపియన్షిప్ లో పాల్గొన్నాయి.

ఎన్నికల్లో నిలబడతా.. డబ్బులివ్వాలంటూ పోస్టు

- బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

బంజారాహిల్స్, అక్టోబరు 10, ప్రభాతవార్తః ఎన్నికల్లో పోటిచేసేందుకు ఓ సామాన్యుడు సోషల్ మీడియాలో పెట్టిన ఒక పోస్టు అతనిపై కేసు నమోదయ్యేలా చేసింది. అభినయ్ దర్శన్ అనే వ్యక్తి రెండు రోజుల క్రితం తన ఎన్నికల ఖర్చు నిమిత్తం ప్రతి ఒక్కరూ తనకు రూ. 100 నుండి మొదలుకొని ఆర్థిక సాయం చేయాలంటూ ఓ వీడియో పోస్ట్ చేశాడు. ఇందుకోసం ఒక క్యూఆర్ కోడ్‌ను ఆయా పోస్ట్‌తో పాటు పెట్టా డు. తాను సామాన్యుడినని, నామినేషన్ నుండి మొదలు కొని ఎన్నికల ఖర్చు కోసం తనకు సాయం చేయాలంటూ అతను పోస్టు చేసిన వీడియోలో కోరారు. తాను అసెంబ్లీ వైపు అడుగులు వేయడానికి ప్రతి ఒక్కరి సాయం ఎంతో ముఖ్యమంటూ అందులో కోరారు. తనకు సాయం చేసి గెలుపుక సహకరించాలని, సామాన్యుడిగా ప్రజల కష్టాలు తెలిసిన తాను వాటిని పరిష్కరిస్తానని అన్నారు. కాగా జూబ్లీహిల్స్ అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి పి. సాయిరాం ఈ వీడియోను గుర్తించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి ఇది విరుద్ధమంటూ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు అభినయ్ దర్శన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వెంకటేశ్వర స్వామికి భక్తుడు బంగారు కిరీటం సమర్పణ

గోషామహల్,అక్టోబర్ 10ప్రభాతవార్త: గౌలిగూడ రామ్ మందిరం వెంకటేశ్వర స్వామికి స్థానిక భక్తుడుబంగారు కిరీటం సమర్పించారు.గౌలిగూడ ప్రాంతానికి వెంకటేశ్వర స్వామి భక్తుడు మధు కుటుంబసభ్యులు ఊరేగింపుగా వెళ్లి స్వామి వారికి బంగారు కిరటం కానుకగా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్,మధు కుటుంబసభ్యులతోకలిసి స్వామి వారి పల్లకి సేవాలో పాల్గొన్నారు.వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు,అభిషేకం,నిర్వహించి బంగారు కిరీటాన్ని సమర్పించారు. ఈకార్యక్రమంలో బస్తీవాసులు రాజుయాదవ్,రవి యాదవ్,సురేష్‌యాదవ్,రమేష్‌గౌడ్,రాజు,అనిల్, శ్రీకాంత్,కిరణ్,రవి తదితరులు పాల్గొన్నారు.

42శాతం బిసి రిజర్వేషన్ల అమలు పై హైకోర్టు స్టే ఇవ్వడం బాధాకరం

బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్

ప్రసంగిస్తున్న బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్

చిక్కడపల్లి, అక్టోబరు 10 ప్రభాతవార్త: అగ్రకులాలకు 10శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడే 60శాతం కి చేరిన రిజర్వేషన్లు 50శాతం మించకూడదని హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో పిటిషన్లు వేస్తే కోర్టులు అలాంటి వ్యక్తులు వాదనలతో ఏకిభావిస్తూ స్టేలు ఇవ్వడం వల్ల బిసి కులాల ప్రజల్లో అసంతృప్తి , అసహనం పెరిగిపోతుందని బహుజన లెఫ్ట్ పార్టీ(కమ్యూనిస్టు) బిఎల్ పి రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలోని బిఎల్‌పి రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడారు. అగ్రకులాలకు 10 (ఈడబ్ల్యుఎస్) రిజర్వేషన్లు ఇచ్చినప్పుడే 60శాతం కి రిజర్వేషన్లు చేరాయన్నారు.మండల్ కమిషన్ ఉద్యమం నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కోర్టులు బిసి కులాల ప్రజలకు వ్యతిరేకంగానే పని చేస్తున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బిసి కులాల ప్రజలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాడానికి జీవో నెంబర్ 9ని విడుదల చేస్తే దాన్ని అడ్డుకునేందుకు 50 రిజర్వేషన్లు మించకూడదని హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో ఆధిపత్య కులాలకు చెందిన ఒకరిద్దరు పిటిషన్లు వేస్తే హైకోర్టు స్టే ఇవ్వడం అత్యంత బాధాకరమైన విషయని దండి వెంకట్ తెలిపారు. ఇది కేవలం బిసి కులాల ప్రజల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా హైకోర్టు, సుప్రీంకోర్టుల లో పిటీషన్ల లాగా చూడకూడదని స్వయంగౌరవం, సామాజిక బాధ్యత ఉన్న బిసి కులాల ఉద్యమాల నాయకత్వాలకు రాజకీయ సవాల్ లాంటిదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో 42 రిజర్వేషన్లు అమలు చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేస్తూ సవాల్ చేస్తున్న విషయాన్ని స్వయం గౌరవం సామాజిక బాధ్యత ఉన్న బిసి కులాల ప్రజలు, ఆధిపత్య కులాల రాజకీయ పార్టీలను రాజకీయ సమాధి చేస్తే తప్ప, బిసి కులాల ప్రజలు తమ జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్లతోపాటు అన్ని రంగాల్లో సమాన వాటా సాధించలేరనే విషయాన్ని గుర్తించి రాజకీయంగా ఐక్య ఉద్యమానికి సిద్ధం కావాలని దండి వెంకట్ బిసి కులాల ప్రజలకు పిలుపునిచ్చారు.

అంబర్‌పేటలో విహెచ్‌ను కలిసిన నవీన్‌యాదవ్

వి.హెచ్ ఆశీస్సులు తీసుకునేందుకు ఆయన నివాసానికి వచ్చిన నవీన్‌యాదవ్‌ను సన్మానిస్తున్న తొలుపునూరి కృష్ణగౌడ్ తదితరులు

అంబర్‌పేట, అక్టోబరు 10, ప్రభాతవార్త జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని పిసిసి మాజీ అధ్యక్షుడు, మాజీ ఎంపి వి.హనుమంతరావు స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ శుక్రవారం అంబర్‌పేటలోని హనుమంతరావు నివాసానికి వచ్చి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ నవీన్‌యాదవ్ యువకుడు మంచి పేరు ఉన్న నాయకుడని తెలిపారు. గతంలో ఎంఐఎం పార్టీ నుంచి పోటీ చేసి రెండవ స్థానంలో నిలిచారని వివరించారు. అధిష్టానానికి మూడు పేర్లను పరిశీలకు పంపిస్తే బిసి నాయకుడు నవీన్ యాదవ్ పేరును ఖరారు చేసిందని తెలిపారు. జూబ్లీహిల్స్‌లో తాను స్వయంగా ప్రచారంలో పాల్గొంటానని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆర్.లక్ష్మణ్ యాదవ్, పిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు నారాయణ స్వామి, దిడ్డి రాంబాబు, పులి జగన్, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణగౌడ్,పార్టీ సీనియర్ నాయకులు రామ్మోహన్‌రావు, శ్రీమంత్ గిరి, గడ్డం శ్రీధర్, శశి గౌడ్, రోహిన్, జహంగీర్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సి పరీక్షలు వారం రోజులు వాయిదా వేయాలి

చార్మినార్,అక్టోబరు 10 ప్రభాతవార్త : రంజాన్ పండుగను దృష్టిలో పెట్టుకుని వచ్చే సంవత్సరం మార్చి నెలలో జరగనున్న ఎస్.ఎస్.సి.బోర్డు పరీక్షలను వార

ఆర్టీఐ వారోత్సవాలు

ఆర్టిఐ వారోత్సవాల్లో పాల్గొన్న అధికారులు

కొంపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

కొంపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఆర్టిఐ వారోత్సవాలు 2025లో భాగంగా ఆర్టిఐ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి (ఆర్టిఐ) రైట్ టు ఇన్ఫర్మేషన్ 2005 చట్టం గురించి, ఒక అధికారి ఆర్‌టిఐ అభ్యర్థనను ఏ విధంగా పరిష్కరించాలి వాటి నియమాలు గురించి మున్సిపల్ స్టాఫ్, ఆర్‌టిఐ యాక్టివిస్టులకు సవివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ 1 ద్వారా ఎంపికై ట్రైనింగ్ పొందుతున్న మున్సిపల్ గ్రేడ్ 2 అధికారులు, డిఈఈ తిరుపతి, మేనేజర్ ఎ.రవికుమార్, ఆర్ఐ రాజు, సీనియర్ అసిస్టెంట్, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఆర్‌టిఐ యాక్టివిస్టులు ఎస్‌హెచ్‌జి గ్రూప్ సభ్యులు, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంచటమే ప్రధాన లక్ష్యం

ముషీరాబాద్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మనోజ్‌రెడ్డి

ముషీరాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త: మానసిక ఆరోగ్య సమస్యలు పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరికీ మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించాలనే ప్రధాన లక్ష్యంతో ప్రపంచ ఆరోగ్యం సంస్థ అక్టోబర్ 10 ప్రపంచ ఆరోగ్య మానసిక దినోత్సంగా ఏర్పాటుచేసిందని ముషీరాబాద్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కే.మనోజ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రపంచ ఆరోగ్య మానసికి దినోత్సవం సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మన దేశంలో మానసిక వ్యాధుల పట్ల సరైన అవగాహన లేకపోవటం వల్ల అనేక మంది జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి మనిషి మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతుడు అవుతాడని, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే ఒత్తిడి, ఆందోళన లేకుండా చూసుకోవాలని సూచించారు. శరీరానికి తగినంత వ్యాయామం, ప్రశాంతమైన నిద్ర తప్పకుండా ఉండాలని, అప్పుడే ఒత్తిడిని అధిగమించగలమని అన్నారు. శ్వాస వ్యాయామాలు తప్పకుండా ప్రాక్టీస్ చేయాలని, ప్రతి రోజూ కనీసం పది నిమిషాలు డీప్ బ్రీథ్ వ్యాయామం చేయటం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవచ్చని తెలిపారు. మన శరీరం సక్రమంగా పనిచేయటానికి పోషకాహారం చాలా ముఖ్యమని, ఒత్తిడిని అదుపులో ఉంచటంలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుందని, అదే విధంఆ ప్రాసెస్ చేసిన ఫుడ్స్, చక్కెర ఆహారాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఒత్తిడిని తగ్గించటానికి సామాజిక మద్దతు చాలా అవసరమని, ఒంటరితనం దూరం చేయటానికి స్నేహితులు, ఇష్టమైన వారితో ఎక్కువ సమయం గడపుతూ ఉండాలని సూచించారు.

కమిషనర్ సాబేర్ అలీని కలిసిన ముదిరాజ్ సంఘం సభ్యులు

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సంఘం సభ్యులు

నిజాంపేట్, అక్టోబర్ 10, ప్రభాతవార్త

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ అంబీర్ చెరువు సుందరీకరణ, ప్రగతినగర్ నుంచి చేపట్టవలసిన డ్రైనేజీ పైపు లైన్ నిర్మాణ కార్యక్రమాల గురించి శుక్రవారం అంబీర్ చెరువు యొక్క ముదిరాజ్ సంఘం సభ్యులు సంబంధిత కమిషనర్, ఎమ్మార్వోలను కలిసి సమస్యలను తెలపడం జరిగింది. దానికి వారు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, చెరువులోని చేపలకు హాని కలగకుండా చూస్తానని హామీ ఇచ్చారు. అంబీర్ చెరువు వద్ద నిర్మించిన బతుకమ్మ ఘాట్ అంబీర్ చెరువులోని స్థలమే కాబట్టి ఆ స్థలాన్ని ముదిరాజ్ సంఘం సభ్యులకు చెందేలా ప్రయత్నిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నగేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బిసి రిజర్వేషన్‌కై అఖిలపక్షంతో కేంద్రంపై ఒత్తిడి తేవాలి

టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా

సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

ముషీరాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త: బీసీలకు రిజర్వేషన్ కల్పించాలనే చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమిలోని అన్ని పార్టీలను కలుపుకుని, కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి, బీసీ రిజర్వేషన్ సాధించాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా డిమాండ్ చేశారు. శుక్రవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వందేళ్ల పార్టీ అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఏం చేసిందని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో లబ్ధి పొందాలనే దృష్టితో కాంగ్రెస్ బీసీల జపం చేస్తోంది తప్ప బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలనే చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటమి తప్పదనే భయంతో ఎన్నికలు వాయిదా వేసే కుట్రలకు పాల్పడుతున్నారని, నిన్నటి కోర్టు తీర్పే అందుకు నిదర్శనమన్నారు. ఈ సమావేశంలో నల్లెల కిషోర్, బాలరాజ్‌గౌడ్, ఎస్. ప్రకాష్, కిరణ్, తడక వినోద్ పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే శ్రీగణేష్

ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు అభినందనలు తెలుపుతున్న ఎన్.ఎఫ్.సి.వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం

కంటోన్మెంట్, అక్టోబర్ 10 ప్రభాతవార్త: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమానికి, వారి హక్కుల సాధన కోసం ఛాయశక్తుల కృషి చేస్తానని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. మౌలాలీలోని ఎన్.ఎఫ్.సి.అన ఇంధన సంస్థ ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గ సభ్యులు శుక్రవారం పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఎంపికైన నూతన కార్యవర్గం ఎమ్మెల్యే శ్రీ గణేష్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు, సంస్థల యాజమాన్యాలకు వారధిగా యూనియన్లు పనిచేయాని సూచించారు. సంస్థల అభివృద్ధికి కూడా యూనియన్‌లు తోడ్పాటును అందించాలన్నారు.

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బిజెపి విజయం తథ్యం

-మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు

హైదరాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:

నవంబర్ 11న జరగబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భారతీయ జనతా పార్టీ విజయం సాధించటం తథ్యమని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు స్పష్టం చేశారు. శుక్రవారం బీజేపీ అంబర్‌పేట్ అసెంబ్లీ నియోజకవర్గం కోర్ కమిటీ సమావేశం నగర కార్యాలయంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి ఏడెల్లి అజయ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై రఘునందన్‌రావు మాట్లాడుతూ 2019లో ఎంఐఎం నుండి పోటీ చేసిన అభ్యర్థే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయటం అంటే కాంగ్రెస్, ఎంఐఎం కుమ్మక్కైనట్లేనని, ప్రజలందరూ ఈ విషయం ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. 11 సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని, ఇంకా

సమావేశంలో మాట్లాడుతున్న రఘునందన్‌రావు

బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే ఆ ఓటు మూసీ నదిలో వేసినట్లేనని అన్నారు. రాబోయే నెల రోజులు అందరం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకై పనిచేసి, విజయం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.గౌతంరావు, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు జి.ఆనంద్‌గౌడ్, బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్‌రెడ్డి, కన్నె రమేష్‌యాదవ్, శ్యాంరాజ్, నందకిషోర్ యాదవ్, కార్పొరేటర్ అమృత, మూల రవీందర్‌గౌడ్, సూర్య ప్రకాష్‌సింగ్, డివిజన్ అధ్యక్షులు బల్వీర్,ప్రశాంత్ జోషి, నాగరాజుచారి, నరేష్‌గౌడ్,శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆర్టీసీ ఛార్జీలను పెంచడం సరికాదు : ఉమా మహేష్

ఆర్‌టిసి బస్సు ఛార్జీలు తగ్గించాలని నిరసన తెలుపుతున్న సిపిఐ నాయకులు

జగద్గిరిగుట్ట, అక్టోబర్ 10, ప్రభాతవార్త :

ఆర్టీసీ ఛార్జిలను పెంచడం సరికాదని, పెంచిన ఆర్‌టిసి ఛార్జిలను తగ్గించాలని కోరుతూ శుక్రవారం సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ వద్ద నిరసన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కొంతమంది పెట్టుబడిదారులకు కోట్లాది రూపాయలు ఇస్తూ, కోట్లాది మంది ప్రజలకు ఉపయోగపడే ఆర్‌టిసి ఛార్జిలను పెంచడం అంటే ప్రభుత్వాలు ఉన్నవాళ్లకు ప్రజల నుండి వసూలు చేసి పెట్టుబడిదారులకు పంచడానికే ఉన్నాయన్నారు. ఇది తెలుసుకోలేని ప్రజలు బూర్జవా పార్టీలకు ఓట్లు వెయ్యడం ద్వారా ఇలాంటి కష్టాలు వస్తాయని ప్రజలు వాటిని గ్రహించేంత వరకు కమ్యూనిస్టులుగా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. రేవంత్ రెడ్డి పేద ప్రజలపై భారం పడకుండా నిర్ణయాలు తీసుకోవాలని, వెంటనే పెంచిన ఛార్జిలను తగ్గించి న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి హరి నాథ్ రావ్, ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్, సిపిఐ నాయకులు నర్సింహా రెడ్డి, వెంకటేష్, ఇమామ్, చంద్రయ్య, శ్రీనివాస్ చారీ, రాజు, సామెల్, యాదగిరి, నర్సింహ, చంద్రకాంత్, గురప్ప, ఆశప్ప, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థల సహకారం అవసరం : పెద్దాల

విద్యార్థులకు బ్యాగ్‌లు పంపిణీ చేస్తున్న తెలంగాణ ఉద్యమ నేత పెద్దాల నర్సింహ్మ

కంటోన్మెంట్,అక్టోబర్ 10 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు స్వచ్ఛంద సంస్థలు తగిన ప్రోత్సాహాన్ని అందించాలని తెలంగాణ ఉద్యమ నేత, 5వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నేత పెద్దాల నర్సింహ్మ తెలిపారు. వరల్డ్‌న విజన్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో కంటోన్మెంట్‌లోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న వంద మంది విద్యార్థులకు పెద్దాల నర్సింహ్మ చేతుల మీదుగా స్కూల్ బ్యాగ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ విజన్ ప్రతినిధులు అరుణ్ జ్యోతి, క్రిష్ణ, సునీత, యాదగిరి, గురునాథ్, నరేశ్,బాబురావ్ తదితరులు పాల్గొన్నారు.

బిసి రిజర్వేషన్లు అమలు చేయడంలో బిజెపి ద్రోహం : సిపిఐ

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నేతలు కాంపల్లి శ్రీనివాస్ తదితరులు

అడ్డగుట్ట,అక్టోబర్ 10 ప్రభాతవార్త: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అడ్డుకొని బిసీలకు ద్రోహం చేస్తుందని సికింద్రాబాద్ సిపిఐ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ అరోపించారు. శుక్రవారం అడ్డగుట్టలో ఏర్పాటు చేసిన సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు బిజెపి కాలయాపన చేస్తుందన్నారు. కోర్టులో కేసులు వేస్తూ బిజెపి బీసీలకు అండగా ఉంటామని మాయమాటలు చెబుతూ డ్రామాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కొమురవెల్లి బాబు, గౌరి నాగరాజు, పాకాల యాదగిరి, సత్యనారాయణ, కొండల్, శ్రీనివాస్, సుదర్శన్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

వడ్డేపల్లి రాజేశ్వరరావును సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 10, ప్రభాతవార్త

పవిత్రమైన దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలుగా వెలుగొందుతున్నాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. వెంకటేశ్వర నగర్‌లో గల శ్రీ అభయాంజనేయ స్వామి సమేత శ్రీ కోదండరామాలయం పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు శుక్రవారం దేవాలయాన్ని దర్శించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణా లను చేపట్టడం బృహత్కర కార్యక్రమం అన్నారు. శ్రీ కోదండ రామస్వామి ఆలయ నిర్మాణం కోసం తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కె.పి.రాములు సాగర్, గౌరవాధ్యక్షులు వెంకట్ స్వామి సాగర్, అధ్యక్షుడు జె. సుధాకర్ రావు, ప్రధాన కార్యదర్శి చింతకాయల హనుమంతరావు (అనిల్),కోశాధికారి, కె. లక్ష్మణ్, జి.సంజీవరెడ్డి, కె.పి.రామ్ సాగర్, వేముల ఆంజనేయులు జి.యన్. రెడ్డి, వై. హరినాథ్, ఆర్.కె. దయాసాగర్, ఎన్. గంగాధర్ సాగర్, చంద్రమోహన్ సాగర్, శివసాగర్, శ్రీనివాస్ సాగర్, కిషోర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఫతేనగర్ శివాలయంలో దత్తాత్రేయ హోమం

హోమంలో పాల్గొన్న బండి రమేష్

కూకట్‌పల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ డివిజన్‌లోని శివాలయంలో శుక్రవారం దత్తాత్రేయ హోమం ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ నాయకుడు నరసింహ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి హోమ క్రతువులో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ మహాదేవుడు, దత్తాత్రేయ కృపతో ప్రజలందరూ బాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లక్ష్మయ్య, వరహాల స్వామి, మధురి రామ్, అరుణ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పికిల్‌బాల్ టోర్నమెంట్

హైదరాబాద్, అక్టోబరు 10,ప్రభాతవార్త: హైదరాబాద్ పికిల్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేటి నుంచి పికిల్‌బాల్ ఓపెన్ టోర్నమెంట్ ఆరంభం కానుంది. హైదరాబాద్‌లోని ప్యాడిల్‌వేవ్ వేదికగా రెండు రోజుల పాటు రౌండ్ రాబిన్, నాకౌట్ ఫార్మాట్‌లో ఈ టోర్నమెంట్ జరుగుతుంది. ఓపెన్ విభాగంలో మహిళలు, పురుషుల సింగిల్స్, డబుల్స్‌తో పాటు మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో ప్యాడ్లర్లు పోటీపడనున్నారు. సుమారు 200 మంది క్రీడాకారులు పోటీపడుతున్న ఈ టోర్నమెంట్‌లో విజేతలకు రూ.1.5 లక్షలు నగదు బహుమతి అందిస్తున్నామని హైదరాబాద్ పికల్‌బాల్ సంఘం అధ్యక్షుడు దుద్దిళ్ల శ్రీనివాస్ బాబు తెలిపారు.

కమనీయం నృత్యదీక్షాలయ కళా ఉపాసన కూచిపూడి నృత్యహేల

రవీంద్రభారతి, అక్టోబరు 10 ప్రభాతవార్త :

జాతీయస్థాయిలో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన అద్వితీయ కళాకారులచే రెండురోజులపాటు కళా ఉపాసన పేరిట నిర్వహించబడిన కూచిపూడి నృత్యహేళ కమనీయం నవరసభరితంగా సాగాయి. ప్రముఖ కూచిపూడి నాట్య శిక్షణా సంస్థ నృత్యదీక్షాలయ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి ప్రధాన మందిరంలో తొలిరోజు కళా ఉపాసన గణపతిని స్తుతిస్తూ ప్రారంభమై నాట్యగురు కల్పన శ్రీనివాస్ శిష్యురాలు నిత్యధవళ సౌర్యం అంశంగా సూర్యుడేవుడ్ని; లక్ష్మీశంకర్ శిష్యురాలు జి.వేద కుమారస్వామిని స్మరిస్తూ కౌమారం; బాలకృష్ణన్ శిష్యురాలు విష్ణువును స్తుతిస్తూ వైష్ణవి; పద్మా జైకిషోర్ శిష్యురాలు సాత్విక్‌రెడ్డి శక్తిని స్తుతిస్తూ శాక్తం; చావలి బాలాత్రిపుర సుందరి శిష్యురాలు సౌమ్య శివుని స్తుతిస్తూ శైవం అంశాలతో; సీతామహాలక్ష్మి శిష్యురాలు మనీషలు నృత్యవైభవాన్ని ప్రదర్శించి వీక్షకుల్లో భక్తితత్వాన్ని ద్విగుణీకృతం చేసి ఆధ్యాత్మికలోకంలో విహరింపజేశాయి. మరునాడు దీక్షితులు, అమృతా, లాహిరి, లాస్యకల్ప, షర్మిలా విశ్వాస్ తదితరులు అద్భుత నాట్యవిన్యాసాలతో తాత్వికభావన రేకెత్తించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుప్రసిద్ధ నాట్యగురువు అరుణబిక్షూ, సంధ్యారాజు కళాకారులను అభినందించి శుభాశీస్సులందజేశారు. సంస్థ నిర్వాహకురాలు లక్ష్మీశంకర్ రెండురోజులపాటు వివిధ కూచిపూడి నృత్యాంశాలతో ప్రదర్శనల ఏర్పాటుతో చేస్తున్న కళాసేవ, ప్రోత్సాహాన్ని శ్లాఘిస్తూ ఎంతగానో అభినందించారు.

జ్యోతిప్రకాసనం చేసి కళా ఉపాసనను ప్రారంభిస్తున్న అరుణబిక్షు, సంధ్యారాజు, లక్ష్మీశంకర్ తదితరులు

ప్రమాదాలు అరికట్టేందుకే డ్రంకెన్ డ్రైవ్

గాంధీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మి

డ్రంకెన్ డ్రైవ్‌లో పరీక్షలు చేస్తున్న ట్రాఫిక్ సిబ్బంది

ముషీరాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకే డ్రంకెన్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు గాంధీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పి.వెంకటలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ నిత్యం జరగుతున్న రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం మద్యం సేవించి, వాహనాలు నడపటం వల్లనే జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం సేవించి ఎట్టి పరిస్థితులలో వాహనాలు నడపకూడదని, దీనిపై వాహనదారులకు అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాలు కూడా చేపట్టామని గుర్తు చేశారు. వాహనదారులు నిర్లక్ష్యం వహించకుండా, వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగస్వాములు కావాలని సూచించారు.

శివాలయం పరిసర ప్రాంతాలను పరిశీలించిన కార్పొరేటర్

వరద తాకిడి అస్తవ్యస్తంగా మారిన ఫ్లోరింగ్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సున్నం

పురానాపూల్,అక్టోబర్ 10ప్రభాతవార్త:

పురానాపూల్ వంతెన కింద ఉన్న చారిత్రాత్మకమైన శివాలయంలో వరద తాకిడికి ఆవరణలో ఉన్న ఫ్లోరింగ్ పూర్తిగా కొట్టుక పొయిన విషయం తెలిసిందే. శుక్రవారం పురానాపూల్ మజ్లీస్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ జిహెచ్‌ఎంసి ఇంజనీర్ గంగాప్రసాద్‌తో కలిసి ఆలయ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ గేట్లు ఎత్తి వేయడం మూలంగా భారీ వరద రావడంతో ఆలయం ఆవరణలోని ఫ్లోరింగ్ కొట్టుకు పోయిందన్నారు. అభివృద్ధి పనుల కోసం అంచనాలు తయారు చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. వీలైనంత తొందరంగా ఆలయం పరిసర ప్రాంతంలో ఫ్లోరింగ్ పనులతోపాటు ప్రహరీగోడను నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

పుల్లీబౌలి కాంప్లెక్స్‌లో అభివృద్ధి పనులు చేయిస్తా : కార్పొరేటర్

కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్‌ను సన్మానిస్తున్న దృశ్యం

గన్‌ఫౌండ్రి,అక్టోబర్ 10ప్రభాతవార్త: పుల్లీబౌలి మున్సిపల్ కాంప్లెక్స్ పరిసరాలు పూర్తిగా అపరి శుభ్రతగా మారిందని పుల్లీబౌలి కాంప్లెక్స్ వ్యాపారులు స్థానిక కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ విన్నవించారు. కాంప్లెక్స్ పరిసరా ప్రాంతాలల్లో వ్యాపారులతో కలిసి పాదయాత్రలో ఎక్కడ పడితే అక్కడ చెత్తాచెదారంతోపాటు ప్రమాదస్థితిలో ఉన్న కాంప్లెక్స్‌ను చూసి ఆశ్చర్యపోయారు. అనతరం ఏర్పాటుచేసిన సమావేశంలో కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ మాట్లాడూతూ వీలైనంత తొందరంగా కాంప్లెక్స్ ఆవరణలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించడంతో పాటు పరిశుభ్రంగా ఉండే విధంగా సంబంధిత జిహెచ్‌ఎంసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా చూస్తాననివ్యాపారులకు హామి ఇచ్చారు. పన్నులు,అద్దెలు చెల్లిస్తున్నప్పటికి కాంప్లెక్స్‌లో అభివృద్ధి పనులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్‌లో జరిగిన ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE. R.R.DISTRICT, AT: HAYATHNAGAR.
O.S.NO. 211 OF 2024
(I.A.No. 128 OF 2024)

Between:
Arra Venkateshwar Reddy ...Plaintiff
And
A.Krishna Reddy & another ... Defendants

To,
M.L.N.Anjani @ Sai Anjani, D/o. Late M.Sampath Kumar, Aged about 45 years, Occ: Pvt. Employee, R/o. H.No.187, A.P.H.B. Colony, Moulali,Hyderabad-40, Also at: Plot No.119, S.Nos. 2 to5, Hathiguda Village, Abdullapurmet Mandal, Ranga Reddy District.
.. Defendant No.2

Please take notice that the Plaintiff had filed the above suit and I.A. against you and another for declaration of Title, Recovery of Possession, Mandatory Injunction and to declare the regd. sale deeds vide doct.no.3557/1997 and 3556/1997 as null and void and not binding on the plaintiff and for perpetual injunction. The above suit and I.A. are posted to 24-10-2025. You are hereby summoned to appear before the Hon'ble Court on 24-10-2025, at about 10.30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per law. Hence this notice.
SCHEDULE OF PROPERTIES: ITEM-I: All that piece and parcel open land bearing Plot No.119, admeasuring 200 sq yards or 167.23 sq. meters, in Sy.Nos.2, 3, 4 and 5, situated at Hathiguda Village, Abdullapurmet Mandal, Ranga Reddy District Telangana State and bounded by: **NORTH :** Plot No.120, **SOUTH:** 25' Wide Road, **EAST :** 25' Wide Road, **WEST:** Plot No.118. **ITEM-II:** All that piece and parcel open land bearing Plot No.120, admeasuring 200 sq. yards or 167.23 sq. meters, in Sy. Nos.2, 3, 4 and 5, situated at Hathiguda Village, Abdullapurmet Mandal, Ranga Reddy District Telangana State and bounded by: **NORTH :** Plot No.121, **SOUTH:** Plot No.119, **EAST :** 25' Wide Road, **WEST:** Plot No.117.
(BY ORDER OF THE COURT)
M/s.HEMANTH PRAVEEN KUMAR
Advocate & Associates
Plot No.71, Raghavendra Nagar, Hayathnagar, Hyderabad
Counsel for the Plaintiff.

PUBLIC NOTICE

GENERAL PUBLIC is hereby informed that my client Sri Sappidi Ashok Reddy, S/o.S.Yadi Reddy, R/o.H.No.1-48, Panthangi Village, Choutuppal Mandal, Yadadri Bhongir District, T.G. had lost the original Sale Deed bearing Document No.11034/1989, Dated: 31-07-1989, regd. In S.R.O. Hyderabad East, pertaining to Plot No.48, in Sy.Nos. 148 and 149, admeasuring 240 Sq. Yards, situated at Kuntloor Village, Abdullapur met Mandal, Ranga Reddy District, bounded by North: Plot No.49, South: Plot No.47, East:25' Wide Road, West: Plot No.30, on 28-09-2025, while proceeding to a Xerox centre from his house. So, on behalf of my client I request the General Public to handover the said Original Sale Deed either to me or to my client if any one finds it, they will be rewarded suitably and I also warn in general that if anybody misuses the said original document they will be prosecuted/punished under the law of land and my client will not be held responsible for any transactions that are done by any miscreants and will not be binding on him.

M/s. HEMANTH PRAVEEN KUMAR
Advocate & Associates
D.No.4-7-340, Raghavendra Nagar, Hayathnagar, Hyderabad-501 505.
Phone:93964 89059/99595 49918.

సైబర్ నేరాలపై అవగాహన

- సీనియర్ సిటిజెన్లకు ప్రత్యేక సదస్సు

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఐ.ఎస్. సాయి అవినాష్

నేరేడ్‌మెట్ అక్టోబర్ 10,ప్రభాతవార్త : ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రజలలో అవగాహన అత్యంత కీలకం అని నిపుణులు, నేరేడ్మెట్ ఎస్సై సాయి అవినాష్ సూచించారు. డిఫెన్స్ కాలనీలో ని నార్త్ పార్క్ లో సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ అసోసియేషన్, నేరేడ్మెట్ పోలీసులు కలిసి నిర్వహించిన సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు కార్యక్రమం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్. ఐ. ఎస్. సాయి అవినాష్ మాట్లాడుతూ – ఇప్పట్లో సైబర్ నేరస్తులు రకరకాల వలలు వేసి అమాయక ప్రజల కష్టార్జితాన్ని మోసం చేస్తున్నారు. ముఖ్యంగా లోన్ యాప్, డిజిటల్ అరెస్ట్, ఓఎల్ ఎక్స్ మోసాలు, కరెంట్ బిల్ – వాటర్ బిల్ వసూలు పేరుతో మోసాలు, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, ఓటిపి – లింక్ స్కామ్‌లు, క్రెడిట్ కార్డ్ రెడీ ఆఫర్లు, కేవైసీ అప్డేట్ మోసాలు, న్యూడ్ వీడియోల ద్వారా బెదిరింపులు, కస్టమర్ కేర్ ఫ్రాడ్ వంటి మార్గాల్లో పౌరులను మోసం చేస్తున్నారు" అని వివరించారు.ప్రజలు ఇలాంటి వలల్లో చిక్కుకోకుండా అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ పొరపాటున మోసపోతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 నంబర్‌కు కాల్ చేయడం గానీ వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయడం గానీ, లేక సమీప పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించడం గానీ తప్పనిసరిగా చేయాలని సూచించారు. అలా చేస్తే పోయిన డబ్బులు రికవరీ అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నేరేడ్మెట్ పోలీసు సైబర్ క్రైమ్ నిపుణుడు హెడ్ కానిస్టేబుల్ కంటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన సదస్సు

సుమ కవితను సత్కరిస్తున్న అధ్యాపకులు

హయత్ నగర్, అక్టోబర్ 10 ప్రభాతవార్త: ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు శుక్రవారం మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న యు అండ్ మీ సైకాలజీ కన్సల్టేషన్ సర్వీసెస్ ప్రతినిధి డా.సుమ కవిత మాట్లాడుతూ... యుక్త వయసులో కారణం లేని కోపం, తీవ్ర ఆందోళన, భయం, అందరికీ దూరంగా ఉండడం, జ్ఞాపకశక్తి తగ్గడం వంటి వాటిని ఎలా నియంత్రించాలి అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల సాంస్కృతిక విభాగం కోఆర్డినేటర్ డా. అపర్ణా చతుర్వేది ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి ఇందిర,ప్రొఫెసర్ నాగేంద్ర, డాక్టర్ రమాదేవి,డాక్టర్ గీతా నాయక్, ఉమారాణి, మమత పాల్గొన్నారు.

స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి

నేరేడ్ మెట్, అక్టోబర్ 10,ప్రభాతవార్త మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని జేజే నగర్ వడ్డెర బస్తీ నివాసులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు కాంగ్రెస్ నాయకుల తక్షణ స్పందనతో పరిష్కారం లభించిందని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. సమస్యను స్థానికులు నేరేడ్ మెట్ డివిజన్ కాంగ్రెస్ నాయకుల దృష్టికి తీసుకెళ్లగా, వారు వెంటనే స్పందించారు. తదుపరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లగా, ఆయన వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి సమస్యపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫలితంగా అధికారులు కొత్త పవర్ మోటర్‌ను తక్షణమే ఏర్పాటు చేసి, బోర్ వెల్ మళ్లీ ప్రారంభమైంది.ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు జేజే నగర్ బస్తీని సందర్శించి, సమస్య పరిష్కారాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఎస్ఆర్ ప్రసాద్, ఇందిరా చంద్రశేఖర్, సీనియర్ నాయకులు కుట్టి శ్రీను, రాఘవన్, చెన్నారెడ్డి, కాంగ్రెస్ నేరేడ్ మెట్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాది, డివిజన్ జనరల్ సెక్రటరీ ప్రవీణ్ జాన్సన్, రాజు, మహేష్ గుప్తా, మహిళా అధ్యక్షురాలు ప్రభ, జనరల్ సెక్రటరీ సుధా నాయుడు, మల్లిక, విజయలక్ష్మి, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సైకాలజిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నేరెడ్ మెట్, అక్టోబర్ 10,ప్రభాతవార్త నేరెడ్ మెట్ డివిజన్ పరిధిలోని సరస్వతి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ మానసిక నిపుణుల సంఘం, హెలెన్ కళాశాలల ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం" కార్యక్రమం నిర్వహించారు.ప్రారంభ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ – శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యం. ఒత్తిడుల కారణంగా వ్యాధులు పెరుగుతున్నాయి. యువతలో మనోధైర్యాన్ని నింపాల్సింది మానసిక నిపుణులే. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి సైకాలజిస్టుల సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాను అన్నారు.మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి మాట్లాడుతూ .. యువత మానసిక బలహీనతలతో హత్యలు, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వారికి సలహా, మార్గదర్శనం ఇచ్చి సానుకూల మార్పు తేవడం మానసిక నిపుణుల బాధ్యత అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్య సేవల ప్రాధాన్యం" అంశంపై డాక్టర్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు..కార్యక్రమంలో హెలెన్ కళాశాలల వ్యవస్థాపకుడు ఉమర్ ఖాన్ ,మానసిక నిపుణుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మోతుకూరి రామచంద్ర , వైదేహి, ఆలియా పర్వీన్, డాక్టర్ వెంకటేశ్వర్లు, సోనాలి నాగ్ దేవ్, కల్నల్ హారిస్ శంకర్ దాస్ పాల్గొన్నారు.

నెలలోపల పెండింగ్ పనులు పూర్తి చేయాలి : కార్పొరేటర్ శ్రావణ్

నేరెడ్ మెట్, అక్టోబర్ 10,ప్రభాతవార్త సఫిల్గూడా చెరువు అభివృద్ధి విషయంలో అధికారుల అలసత్వాన్ని కార్పొరేటర్ శ్రవణ్ మరోసారి ఎండగట్టారు. పెండింగ్ పనులను నెలలోపల పూర్తి చేయాలని హెచ్.ఎండిఏ అధికారులకు అల్టిమేటం జారీ చేశారు.ఇటీవల హెచ్ఎండిఏ చీఫ్ ఇంజనీర్ రవీందర్ రెడ్డిని నేరుగా నిలదీసిన శ్రవణ్, చెరువు అభివృద్ధికి సంబంధించిన పనులు వెంటనే జరగాలన్న పట్టుదలతో శుక్రవారం సఫిల్గూడా చెరువులోనే అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.మురుగునీటి శుద్ధి ప్రణాళికకు సర్వేఈ సమీక్షలో హెచ్.ఎం.డి.ఏ డివిజనల్ ఇంజనీర్ రామారావు, అసిస్టెంట్ ఇంజనీర్ శివారెడ్డి, ప్రత్యేక ఆర్కిటెక్ట్ బృందం పాల్గొన్నారు. జిహెచ్ఎంసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్, సైనికపురి వాటర్ బోర్డు జనరల్ మేనేజర్ సునీల్ కుమార్ కూడా సైట్‌లో హాజరయ్యారు. చెరువులోకి చేరుతున్న మురుగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రణాళిక రూపొందించేందుకు సర్వే చేపట్టారు. హెచ్.ఎం.డి.ఏహెచ్.ఎం.డి.ఏ డి.ఇ రామారావు మాట్లాడుతూ..చెరువులోకి వస్తున్న మురుగునీటిని శుద్ధి చేసే విధంగా డీటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డి.పి.ఆర్) సిద్ధం చేసి త్వరలో పంపిస్తాం. అలాగే ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ఇంజనీరింగ్ పనులను వచ్చే నెల నవంబర్ 10లోపు పూర్తి చేస్తాం" అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో హెచ్.ఎం.డి.ఏ అధికారులు రామారావు, శివారెడ్డి, జిహెచ్ఎంసి అధికారులు లక్ష్మణ్, రమేష్, వాటర్ బోర్డు అధికారులు సునీల్ కుమార్, నాగార్జున, స్థానికులు నరేందర్ యాదవ్, నందు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల సంక్షేమానికి కృషి : చైర్మన్ వీరయ్య

చైర్మన్ మూత్తినేని వీరయ్యను సన్మానిస్తున్న నాయకులు ,కార్యకర్తలు

మలక్ పేట , అక్టోబర్ 10, ప్రభాతవార్త: వికలాంగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ మూత్తినేని వీరయ్య పేర్కొన్నారు. మలక్ పేట నల్గొండ చౌరస్తా లోని వికలాంగుల సహకార సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్న చైర్మన్ ముత్తినేని వీరయ్యకు వికలాంగుల సంఘాల నాయకులు , కార్యకర్తలు పుష్ప గుచ్చాలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మూత్తినేని వీరయ్య మాట్లాడుతూ వికలాంగుల అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండతో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మంత్రులందరి సహకారంతో వికలాంగుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నామని వివరించారు. వికలాంగులకు ఉన్నత విద్య లో 5 శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరిగిందని , రాజీవ్ యువ వికాసం ద్వారా వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించి దాదాపు 300 కోట్లతో సుమారు 23 వేల మంది వికలాంగులకు స్వయం ఉపాధి పొందే అవకాశాన్ని కల్పించడం జరిగిందని వివరించారు. దేశ చరిత్రలో మొదటి రాష్ట్రంగా వికలాంగుల ఉచితంగా అందించే సహాయం ఉపకరణాలను 40 బెంచ్ మార్క్ వైఫల్యం వికలాంగులకు అందించేలా చట్టం చేసి అమలు చేస్తున్నామని తెలిపారు. వికలాంగులకు కోర్టులలో నాలుగు శాతం రిజర్వేషన్లు, వికలాంగుల కార్పొరేషన్ ఉద్యోగులకు పిఆర్సీలు అందించడానికి చట్టం చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో వికలాంగులకు అయిదు శాతం రిజర్వేషన్లు, స్పోర్ట్స్ పాలసీలో వికలాంగులకు భారీ పారితోషికాలు ఇస్తున్నామని తెలిపారు. వికలాంగులను వికలాంగులు వివాహం చేసుకుంటే కళ్యాణ లక్ష్మీతో పాటు అదనంగా ఒక లక్ష రూపాయలను ప్రోత్సాహంగా ఇస్తున్నామని తెలిపారు. దివ్యాంగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి ఇండియా జాతీయ అధ్యక్షుడు తుడుం రాజేందర్, స్పైనల్ కార్డ్ ఇంజురీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మాహమ్మద్ షఫీ అహ్మద్, ఎన్ పి ఆర్ డి ఇండియా రాష్ట్ర అధ్యక్షులు దైనంపల్లి మల్లికార్జున్ పాల్గొన్నారు.

వృద్ధులను గౌరవించడం మనందరి బాధ్యత

-రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు

సదస్సులో మాట్లాడుతున్న సుధీర్ బాబు

ఎల్.బి.నగర్, అక్టోబర్ 10 ప్రభాతవార్త: తమ జీవితకాలంలో సమాజానికి సేవలు అందించిన వృద్ధులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు పేర్కొన్నారు. రాచకొండ పోలీస్ కమిషనర్, రాచకొండ సెక్యూరిటీ విభాగం ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రి వారి సంయుక్త ఆధ్వర్యంలో నాగోలులోని పి .ఎమ్ .ఆర్ కన్వెన్షన్ హాల్లో శుక్రవారం నిర్వహించిన గోల్డెన్ కేర్ హెల్త్ క్యాంప్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై క్యాంపును ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ కొంతమంది వృద్ధులు తమ పిల్లలు ఇతర ప్రాంతాల్లో ఉండడం వల్ల ఒంటరిగా ఉంటున్నారని, మరికొంతమంది పిల్లలు ఉన్నప్పటికీ నిర్లక్ష్యానికి గురై ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలోని 47 పోలీస్ స్టేషన్లలో 70 సంవత్సరాలు పైబడిన వారిని ప్రతి స్టేషన్ పరిధిలో పదిమంది చొప్పున 470 మంది వృద్ధులను గుర్తించి వారి వద్దకు పోలీసు సిబ్బంది వ్యక్తిగతంగా వెళ్లి వారిని పరామర్శించి, అవసరమైన సహాయం అందిస్తూ,మీకు మేమున్నాం అనే భరోసాను కల్పిస్తున్నామని వివరించారు.పోలీసు చట్టంలో కూడా వృద్ధులను రక్షించుకోవాలని ఉందని దీంతో రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం మాకెంతో సంతృప్తినిస్తుందని అన్నారు.గోల్డెన్ కేర్ కార్యక్రమంలో భాగంగా వృద్ధుల భద్రత, ఆరోగ్యం కోసం చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా, రాచకొండ పోలీస్ మరియు కామినేని ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో నిపుణులైన అన్ని రకాల వైద్య బృందం చే గోల్డెన్ కేర్ హెల్త్ క్యాంప్ఖి నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ క్యాంప్‌లో వృద్ధులకు గుండె, పంటి, కంటి మరియు ఇతర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, పరీక్షల నివేదికలను ప్రత్యేక ఫైల్స్ లో భద్రపరుస్తున్నారు. .ఈ కార్యక్రమం ద్వారా ఒంటరి వృద్ధులలో భరోసా పెంపొందించడం, వారికి మానసిక ధైర్యం కల్పించడం లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కామినీ ఆసుపత్రి వైస్ చైర్మన్ సత్యనారాయణ, ఎల్బీనగర్ డిసిపి అనురాధరెడ్డి, ఉమెన్ సేఫ్టీ డిసిపి ఉషారాణి, అదనపు డీసీపీ కోటేశ్వర రావు, ట్రాఫిక్ డిసిపి శ్రీనివాసులు, ఆర్. కె. సి సావిత్రి ,ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య, నాగోలు సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ, షీ టీం ఇన్స్పెక్టర్ ముని, లతోపాటు సబ్ ఇన్స్పెక్టర్లు ,ఏఎస్ఐలు పాల్గొన్నారు.

క్యాన్సర్ మహమ్మారి పట్ల అప్రమత్తంగా ఉండాలి : తీగల కృష్ణారెడ్డి

క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించుకొని శిబిరాన్ని ప్రారంభించిన తీగల కృష్ణారెడ్డి: చిత్రంలో టికెఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ తీగల హరినాథ్‌రెడ్డి, బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి వైద్యులు ఉన్నారు

సరూర్‌నగర్, అక్టోబర్ 10 ప్రభాతవార్త: క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ సహకారంతో మీర్‌పేట్ మేడిబౌలిలోని తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తీగల కృష్ణారెడ్డి స్వయంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించుకొని ఉచిత శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి కాలంలో క్యాన్సర్ మహమ్మారి చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు పీడిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజలు సరైన జాగ్రత్తలు పాటిస్తూ వ్యాధి సోకకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. ఇందులో భాగంగా వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించుకోవాలని ఆయన కోరారు. కాగా ఈ శిబిరంలో దాదాపు 500 మందికి ఉచిత పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడి కృష్ణ ప్రసాద్ ,టికెఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ తీగల హరినాథ్‌రెడ్డి, ట్రెజరర్ తీగల అమర్‌నాథ్‌రెడ్డి, బసవ తారకం ఆసుపత్రిడాక్టర్ ప్రభాకర్, రేడియాలజిస్టు డాక్టర్ రేణుక, ప్రవళిక, కాలేజీ ఎన్‌సిసి కో-ఆర్డినేటర్ సునీత, పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ మహాసభలను విజయవంతం చేయాలి

మహాసభల గోడ పత్రికను కార్మికులతో కలిసి ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు దాసరి బాబు, యాదగిరి వారి

నరూర్‌నగర్, అక్టోబర్ 10 ప్రభాతవార్త: ఈ నెల 14, 15 తేదీల్లో జరిగే తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఐదవ మహా సభలను విజ యవంతం చేయాలని మీర్‌పేట్ సిఐటియు అధ్యక్షుడు దాసరి బాబు కోరారు. శుక్రవారం మీర్‌పేట్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో కార్మికులు, యూనియన్ నాయకు లతో కలిసి ఆయన మహాసభలకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుర్కయాంజాల్‌లో రెండు రోజుల పాటు జరిగే ఈ ప్రతిష్టాత్మక సభలకు రాష్ట్రవ్యాప్తంగా యూనియన్ల ప్రతినిధులు, వేలాది కార్మికులు హాజరుకానున్నారని తెలిపారు. కార్మికుల సమస్యలు, డిమాండ్లు తదితర అంశాలపై సభల్లో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు బాలాపూర్ మండలం నుండి పెద్ద సంఖ్యలో కార్మికులు తరలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు యాదగిరిచారి, కార్మికులు కమలమ్మ, లతిత, బావమ్మ, బుచ్చమ్మ, స్వరూప, కమలమ్మ, పున్నమ్మ, శోభ, శ్రీకాంత్, సతీష్, తుల్జమయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర చికెన్ సెంటర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం

బోడుప్పల్, అక్టోబర్10 ప్రభాతవార్త ; బోడుప్పల్లో బొమ్మకు బాలయ్య ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం రాష్ట్ర చికెన్ సెంటర్ సభ్యుల సమావేశ నిర్వహించారు . చికెన్ సెంటర్ నిర్వాహకులు సంజీవరెడ్డి , శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సెంటర్ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్ కుమార్ , ఉపాధ్యక్షులు నరేష్ ,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు . రామంతపూర్ అధ్యక్షులు వరుణ్ యాదవ్ , ఉపాధ్యక్షులు ఎస్కే జాంగిర్ , సలహాదారులు మధుకర్ రెడ్డి ,అనంతరెడ్డి ,చంద్ , అల్వాల్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు . చికిన్ సెంటర్ అసోసియేషన్ వారి డిమాండ్ గతంలో కోళ్ల ఫామ్ యజమానులకు చికెన్ సెంటర్ నిర్వీకులకు ఇచ్చే కమిషన్ మార్జిన్ అమోంట్ తగ్గించారు. గతంలో పోస్తే 50 తగ్గింది దీంతో చికెన్ సెంటర్ నిర్వీకులు అద్దె కట్టడం, కరెంట్ బిల్లు, వాటర్ బిల్లు , పనిచేసే వారి జీత భత్యాలతో పాటు కుటుంబ పోషణ భారంగా మారిం ది. కోళ్లఫామ్ 26 కంపెనీలు సిండికేట్ గా ఏర్పడి మార్జిన్ అమోంటు తగ్గించారు. దీంతో పూర్తిగా మేము నష్టపోతున్నాం. ఈ మార్జిన్ అమోంట్ తగ్గడంతో చికెన్ సెంటర్ పై ఆధారపడిన కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉంది. కోళ్లఫామ్ యజమానులు మా ఆర్థిక పరిస్థితుల దృష్టిలో ఉంచుకొని మార్జిన్ అమోంట్ విషయం గురించి పునర్ ఆలోచించాలని కోరారు

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి అక్టోబర్ 10, ప్రభాతవార్త : మల్కాజిగిరి లో విధులు నిర్వర్తిస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ప్రతినిధులు శుక్రవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని కలిసి, "సమాన పనికి సమాన జీతం" మరియు ఉద్యోగాల క్రమబద్ధీకరణ అంశాలపై వినతిపత్రాన్ని అందజేశారు.సుప్రీం కోర్టు తీర్పు) ప్రకారం ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని, సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు త్వరితగతిన తీసుకుంటామని ఉద్యోగులకు ఎమ్మెల్యే తెలిపారు.ఉద్యోగుల సమస్యలను న్యాయబద్ధంగా, సానుకూలంగా పరిష్కరించేందుకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ప్రజల సంక్షేమం పట్ల తమ నిబద్ధతను ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ ఔటోసోర్సింగ్ ఉద్యోగుల ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి, శ్రీనివాస్ గౌడ్, వెంకటరమణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సాయిరాం నగర్‌లో సిసి రోడ్డు పనులు ప్రారంభం

సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

సైదాబాద్, అక్టోబరు 10 ప్రభాతవార్త: లింగోజిగూడ డివిజన్ సాయిరాం నగర్ కాలనీలో రూ.38లక్షల వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన రోడ్డు నిర్మాణంతో కాలనీవాసుల ధీర్ఘకాల కోరిక తీరనుందన్నారు. కాలనీలో రోడ్లు ఆక్రమణకు గురికాకుండా ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా ప్రవర్తించాలన్నారు. రోడ్లను శుభ్రంగా ఉంచుకోవాలని, రోడ్లపై చెత్తా చెదారాన్ని వేయకుండా ప్రతి ఒక్కరు బాధ్యతాయుతమైన పౌరులుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, కిరణ్, మాధవరావు, కోడి రాజశేఖర్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తాగునీటిలో ప్రెషర్ సమస్య తలెత్తకుండా చర్యలు

బస్తీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ అరుణ రవీందర్‌రెడ్డి

సైదాబాద్, అక్టోబరు 10 ప్రభాతవార్త: సైదాబాద్ డివిజన్‌లో త్రాగునీటిలో ప్రెషర్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అధికాకులకు సూచించారు. డివిజన్ పరిధిలోని పూసలబస్తీలో పర్యటించి సమస్యను పరిశీలించిన అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం శంకేశ్వర్‌బజార్‌లో జరుగుతున్న యుజిడి పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

బీసీలను మోసం చేసే పార్టీ కాంగ్రెస్ : సంజీవ రెడ్డి

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డును ప్రదర్శిస్తున్న బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ,మీసాల కృష్ణ ,కొత్త రవి గౌడ్ , రామచంద్రారెడ్డి తదితరులు

బోడుప్పల్ , అక్టోబర్ 10 ప్రభాతవార్త ; కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి అన్నారు. బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎన్నికల గ్యారెంటీ కార్డు ప్రకారం ఇవ్వాల్సిన కాంగ్రెస్ బాకీ కార్డు పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అమలుకానీ హామి ఇచ్చి వాటిని అమలుపర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు.అలాగే 42 శాతం బీసీ రిజర్వేషన్ల విషయంలో బీసీ సోదరులను సయవంచన చేస్తుందన్నారు. మహిళలకు రూ 2500లు, వృద్ధులకు, బీడీ కార్మికులకు, దివ్యాంగులకు పెన్షన్ పెంపు, అడ బిడ్డల పెళ్ళిళ్లకు తులం బంగారం, కాలేజ్ విద్యార్థినులకు సూటీ హామీలను అటకెక్కించిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, నేతలు మాజీ ఉప సర్పంచ్ కొత్త రవిగౌడ్, కాటపల్లి రాంచంద్రారెడ్డి, బొమ్మక్ విశ్వనాధం, కాటం రాజిరెడ్డి, బందారం శ్రీధరౌడ్, సిగురు రవికుమార్, చంటి శ్రీనివాస్, కామగల్ల నర్సింహ్మ పూలకండ్ల విక్రం రెడ్డి , ఉప్పరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరిస్తాం

సర్టిఫికెట్ అందజేస్తున్న కార్పొరేటర్ పవన్ కుమార్

ఎల్.బి.నగర్, అక్టోబర్ 10 ప్రభాతవార్త: ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తామని పవన్ కుమార్ పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ బీజేపీ కార్యాలయంలో ఆశా వర్కర్లు శుక్రవారం కార్పొరేటర్ ను కలిశారు. ఆదివారం నిర్వహించే పోలియో టీకా కార్యక్రమానికి హాజరుకావాలని వారు కార్పొరేటర్ ను ఆహ్వానించారు. ఆశా వర్